



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

బుధవారం 2 జులై 2025 పేజీలు 8




- సూపర్ సిక్స్ పథకాలపై మాట్లాడే అర్హత వైసిపికి లేదు
- నాడు విధ్వంస పాలన.. నేడు సుపరిపాలన
- త్వరలోనే ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగభృతి
- ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి పెద్దపీట
- ఒంగోలు నియోజకవర్గంలో రూ.117 కోట్లతో అభివృద్ధి పనులు
- నేటి నుంచి గడపగడపకు 'సుపరిపాలనలో తొలి అడుగు'
- మీడియాతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

## కూటమి ప్రభుత్వంపై
# విమర్శలు మానుకోండి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి పాలనపై విమర్శించే అర్హత వైసిపికి లేదని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ఎన్డీయే కూటమి సుపరిపాలన అందిస్తుందని పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'పై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి నాయకులు శ్రీనివాసరావు, మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ఏడాది పాలన విజయవంతంగా పూర్తి చేసుకుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళ కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో దీపం-2, తల్లికి వందనం, పెన్షన్ల పెంపుదల నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు ఇస్తున్న భరోసా గతంలో ఇచ్చిన 10 వేలు ఉంటే రెట్టింపు చేసి 20 వేలు ఇస్తున్నారన్నారు. గతంలో మత్స్యకారులకు వలలు, బోట్లు, డీజిల్‌లో రాయితీలు ఇచ్చామన్నారు. ఆర్టీసి బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి ప్రారంభమవుతుందని, అన్నదాత సుఖీభవ పథకం రైతుల ఖాతాలలో రూ.20 వేలు జమ చేయటం త్వరలో ప్రారంభమవుతుందన్నారు. నిరుపేదలకు అన్న క్యాంటీన్లల్లో రూ.5లకే మూడు పూటలా భోజన సదుపాయం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

**రూ.117 కోట్లతో అభివృద్ధి**

ఒంగోలు నియోజకవర్గంలో తొలి ఏడాది 117.2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మ్యాచింగ్ గ్రాంట్‌తో సిసి రోడ్డు, డ్రెయిన్లు నిర్మించామన్నారు. 89 కోట్లతో అంతర్గత రహదారులు, సిసి రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 480 కోట్లతో ఒంగోలు

మిగతా 3లో



## 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లతో
# పేదలకు ఆర్థిక భద్రత

**కొరిశపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు**

**కూటమి హయాంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్లతోనే బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామంలో మంగళవారం నాడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆయన పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. కొరిశపాడు మండల పరిధిలో రూ.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌లను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి అనంతరం జల జీవన్ మిషన్ కింద రూ.86.80 లక్షల నిధులతో చేపట్టబోయే తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత దీపం పథకం కింద ఉచిత

మిగతా 3లో



## మెనూ కచ్చితంగా
# అమలు చేయాలి

**గార్లపాడు ఎంపిపి పాఠశాలలో చిన్నారులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్దిపాడు మండలంలోని గార్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ అన్సారియా ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలుపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు ఇలాగే ఉంటుందా... మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా... ప్రభుత్వం ఇటీవల సన్న బియ్యం

మిగతా 3లో



# సంక్షోభంలోనూ మెరుగైన సంక్షేమం

## అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదం కూటమి ప్రభుత్వం

## పొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు కూటమి ప్రభుత్వం మెరుగైన సంక్షేమం అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని పొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ళు జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆర్థికంగా పీల్చిపిప్పి చేసి వైసీపీ నాయకులు వ్యక్తిగత ఆస్తులను పెంచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లోటులో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలన దక్షతతో ఒక్కొక్కటిగా ఎన్నికల్లో హామీఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు. 62.39 లక్షల మంది ఫించన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ.2,695 కోట్లు ఇస్తున్నాం. పేద పిల్లల చదువుల కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం జగన్ రెడ్డి అమ్మఒడి పేరుతో ఇద్దరు బిడ్డలకు రూ 30 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క బిడ్డకు రూ. 13000 ఇచ్చి చేతులు

మిగతా 3లో

# అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థికంగా సంక్షోభానికి నెట్టినా సమర్ధవంతమైన నాయకత్వంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి



అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తిరుపాలు, ఐవి నారాయణ, వివిఆర్ మనోహరరావు, కె.ప్రసాద్, కె.మారుతీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వెల్లటూరు, పేదలంకల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లటూరు, పెదలంక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంను మంగళవారం నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నందున రైతులందరూ సన్నద్ధంగా ఉండాలని తెలియచేశారు.ప్రతీ ఒక్క రైతు విత్తన శుద్ధి చేసిన, సర్టిఫై చేయబడిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పారు.ప్రతీ రైతూ విత్తనాలు కొన్న రశీదును ఖచ్చితంగా భద్రపరచుకోవాలని తెలియ జేశారు.అంతే కాకుండా ప్రతీ ఒక్క కౌలు రైతు తప్పనిసరిగా కౌలురైతు గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచించారు. పెదలంక గ్రామంలో పసుపు పంటని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎఇఓ లు కె.లక్ష్మీ ప్రసన్న,వి.బుష్,టి.అఖిల, విహెచ్ఎ లు టి.హిమబిందు , బి.సరిత,ప్రకృతి వ్యవసాయ స్టాఫ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.




## కరూర్ వైశ్యాబ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సింగరకొండ రహదారిలోని బదిరుల ఆశ్రమ పాఠశాలలో కరూర్ వైశ్యా బ్యాంక్ 19వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని భదిర, మానసిక దివ్యంగులకు అద్దంకి బ్రాంచ్ శాఖ వారు స్వీట్స్ పంపిణీ చేసి అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అద్దంకి కరూర్ వైశ్య బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వనమా కేశవ్ బాబు మాట్లాడుతూ తమ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం ను దివ్యాంగ చిన్నారుల మధ్య జరుపు కోవడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరూర్ వైశ్యా బ్యాంక్ అద్దంకి శాఖ సిబ్బంది, పాఠశాల నిర్వాహకురాలు ఆరోగ్యం, ప్రిన్సిపల్ సురేంద్రబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## రైతుల భూమి రీసర్వేతో సురక్షితం

నగరం, మేజర్‌న్యూస్: రీసర్వే చేసిన భూములకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని మండల డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరిపూడిలో రీసర్వే ప్రాజెక్టు (ఆర్ఓఆర్) గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వేతో రైతులకు చెందిన భూమి సురక్షితంగా ఉండటమేగాక ఎంతో మేలు చేకూరుస్తుందని, దురాక్రమణలకు ఎలాంటి అవకాశం ఉండదని అన్నారు. డిటి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో రీసర్వే నిర్వహించిన తీరును రైతులకు వివరించారు. అనంతరం రీసర్వే చేసిన భూముల వివరాలను సమావేశంలో బహిరంగ పర్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఐఓఎస్ దుర్గారావు, మండల సర్వేయరు విజయగోపాల్, గ్రామ సర్వేయరు దుర్గాప్రసాద్, విఆర్ఓ కరిముల్లా, గ్రామ పంచాయితీ కార్యదర్శి రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి గొట్టిపాటి పర్యటన

బల్లికురవ, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడంలో బాగంగా సుపరిపాలన తొలి అడుగు–ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మంగళవారం బల్లికురవ మండల కేంద్రంలో నిర్మంవహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నాయకులు మండల నాయకులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని మండల టిడిపి సీనియర్ నాయకులు మల్లినేడి గోవిందరావు తెలిపారు.

## విశ్వశాంతి హైస్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.సిబార్ దంత వైద్య శాల తెక్కెళ్ళపాడు గుంటూరు కు చెందిన 20 మంది నిపుణులైనదంత వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులలో దంత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడానికి,వారికి ప్రాథమిక దంత పరీక్షలు నిర్వహించడానికి ఉద్దేశించబడిందని పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకటరావు తెలిపారు.ఈ సందర్భంగా 1600 మంది విద్యార్థులకు దంత వైద్యులచే పరీక్షలు చేయించటం జరిగింద న్నారు.దంతాల సంరక్షణ, సరైన బ్రషింగ్ పద్ధతులు,దంత క్షయాన్ని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు దంత వైద్యులు అవగాహన కల్పించారని అయన తెలిపారు. స్కూల్ కరెస్పాండెంట్ ఎం. పి.వెంకటరావు, ప్రధానో పాధ్యాయులు ఫణి పార్థసారథి లు మాట్లాడు తూ,"మా విద్యార్థుల ఆరోగ్యం మాకు చాలా ముఖ్యమని,ఈ దంత వైద్యశిబిరం ద్వారా, పిల్లలు తమ దంతాలను ఎలా చూసుకోవాలో తెలుసుకోవడానికి ఒక గొప్ప అవకాశం లభిం చిందన్నారు. డాక్టర్ టి.దేవకీ మరియు డాక్టర్. సృజన వారి బృందానికి కృతజ్ఞతలు"తెలి పారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ కార్యవర్గం బాధ్యతల స్వీకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ నూతన (2025–26) కార్యవర్గం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. క్రాంతి నర్సింగ్ హోమ్ లో జరిగిన ఈ కార్యక్రమం లో చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ పణింద్ర బాబు ఆధ్వర్యంలో నూతన అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి సమక్షంలో గత ప్రెసి డెంట్ చప్పిడి వీరయ్య నుంచి రోటరీ కాలర్ కొత్త ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు కి ధరింపజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత కార్యవర్గం సభ్యులసహకారంతో, బాగా కృషి చేసి మంచి అవార్డ్స్ సాధించారాని, కొత్త కార్యవర్గం కూడా అలాగే సమిష్టి కృషితో మంచి సేవా కార్యక్ర మాలు చేయాలనీ, వారికి అందరూ సహకరిం చాలని పేర్కొన్నారు. తదనంతరం డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఫణీంద్ర బాబు, డాక్టర్ ఖాజావలి, డాక్టర్ సనాను రోటరీ నూతన కార్యవర్గం సత్కరించినది. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్ష కార్యదర్శులు పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులు అళహరి హరి ప్రసాద్, చామర్తి వెంకట గురు శేఖర్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య , సెక్రటరీ చుండూరి మురళీ సుధాకర రావు, కోశాధికారి మలాది శ్రీనివాస రావు, షేక్ మహమ్మద్ రఫీ, అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు డాక్టర్ ఉబ్బా దేవపాలన, పుట్టంరాజు శ్రీ రామ చంద్రమూర్తి, డాక్టర్ ఖాజావలి, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సంకా బాబు, ఊటుకూరు రామకోటేశ్వరరావు, లక్ష్మారెడ్డి, గుంజి హనుమంతరావు, చిన్ని కామేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గోదా వెంకటా లక్షమ్మ మరణించింది ఆమె కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పరమరసించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రూ.12వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం తెలుగుదేశం దేశం పార్టీ వెంకట లచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, సుమిత్ర, తిరుపతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కురకు బలనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూసి కోటిరెడ్డి, బూత్ కన్వీనర్ కేతిరెడ్డి నాగేంద్ర రెడ్డి, కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకుంటున్న పంటల భీమా

నగరం, మేజర్‌న్యూస్: ఈ సంవత్సరం ఖరీఫ్ వరిపంట సాగుచేసే రైతులు ఆగస్టు 15వ తేదీలోపు పిఎంఎఫ్‌బివై పథకం ద్వారా పంటల భీమా క్రింద ఎకరానికి రూ.800లు ప్రీమియం చెల్లించిన వారికి పంట నష్టం సంభవించినప్పుడు ఈ పథకం రైతులను ఆదుకుంటుందని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధూళిపూడి నార్త్, జిల్లేపల్లి గ్రామాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందేందుకు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్ళించేందుకు రమేష్‌బాబు అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట పైరు కలియదున్నటం ఎంతో మేలన్నారు. ఈ–కేవైసీ చేయని రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో పూర్తిచేసికోవాలన్నారు. వరి విత్తనాలు బిపిటి 5204, ఎంటియు 1061 రకాలు కిలో 1కి ఐదు రూపాయిల సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని, రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసికోవాలని రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, కె. తిరుపతమ్మ, మండల సహాయ గణాంక అధికారి ఎన్. రవిచంద్రవర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాటరాయుళ్ళు అరెస్టు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏలేటి పాలెం శివారు వెలమవారిపాలెం సపోట తోటలో పేకాట నిర్వహిస్తున్న సమాచారం మేరకు స్థానిక పోలీసు ఎస్ఐ భార్గవ్ తన సిబ్బందితో మంగళవారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న పది మంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద గల రూ.32,200లు నగదును స్వాధీనం చేసికొన్నామని, ముద్దాయిలపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ భార్గవ్ తెలిపారు. పేకాట, కోడిపందాలు, జూదంలాంటి చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు గైకొంటామని హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భార్గవ్ తెలిపారు.

# రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిజమైన కౌలు రైతులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ తో కలసి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో వర్చువల్‌గా సమావేశమై సిసిఆర్సీ కార్డుల జారీ, మ్యుటేషన్ కరెక్షన్ (ట్రాన్సాక్షన్స్), హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, కొత్త ఇంటి పట్టాల కోసం దరఖాస్తుల పరిశీలన, జిఓఎంఎస్ నెంబర్ 30 ప్రకారం రేగులరైజేషణ్, రీసర్వే ప్రక్రియ, రేషన్ షాపుల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 46,015 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 11,579 మంది కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు






సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు చర్యలు చేపట్టాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈకేవైసి ప్రక్రియను పూర్తి చేయాలని తహసిల్దార్ల ను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఎస్.డి.సిలు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్ఓ పద్మశ్రీ, డిఎం సివిల్ సప్లైస్ వరలక్ష్మి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్రస్థాయి నుంచి రెవెన్యు డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లతో పేదలకు ఆర్థిక భద్రత

**మొదటి పేజీ తరువాయి** గ్యాస్ సిలిండర్ అర్హులకు అందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీని అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలు ఉన్న తల్లుల ఖాతాల్లో డబ్బును జమచేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం పడినా ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను భారీగా పెంచి అర్హులందరికీ అందిస్తోందని చెప్పారు. దాదాపు 63 లక్షల మంది లబ్ధిదారుల పింఛన్ల పంపిణీకి ఏడాదికి సుమారు రూ.34 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గుంతలతో శిథిలమైన రోడ్ల దుస్థితి అందరికీ తెలిసిందేనన్న గొట్టిపాటి కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల వ్యవధిలోనే రూ. 860 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లు, తారు రోడ్లను కూడా నిర్మించినట్లు చెప్పారు. రైతుల విషయం లోనూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా, మద్ధతు ధర వంటి అనేక సానుకూల నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇటీవల కాలంలో పొగాకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని వారి సమస్యల నుంచి అధిగమించేందుకు అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడులో త్వరలోనే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వంపై విమర్శలు మానుకోండి

**మొదటి పేజీ తరువాయి** నగరంలో ప్రతి రోజు మంచినీరు ఇచ్చే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పోతు రాజు కాల్వ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఒంగోలు నగరంలో అర్హులైన ప్రజ లందరికి 2 సెంట్ల చొప్పున స్థలాలు కేటాయి స్తామని, వైసిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 13 వేల పట్టాలు బోగస్‌గా తేలాయన్నారు టిడ్కో గృహాలను త్వరగా పూర్తి లబ్ధిదారులకు అందజేస్తా మన్నారు. ఒంగోలు నగర సుందరీకరణ, పార్కులు, డివైడర్ల అభివృద్ధి, డ్రైనేజీలలో పూడికతీతకు స్పెషల్ డ్రైవ్ చేపడతామన్నారు, ట్రంక్ రోడ్డు, కొత్తపట్నం రోడ్ల విస్తరణను త్వరలోనే చేపడతామని, రోడ్ల విస్తరణతో షాపులు, ఇతర సముదాయాలు కోల్పో యే వారికి సాయంపై ప్రభుత్వంతో చర్చిస్తామ న్నారు. కొత్తపట్నంలో పోర్టు, హార్బర్ అభివృద్ధి, విమానాశ్రయం ఏర్పాటు పనులు వేగవంతం చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం నవరత్నాలు పేరిట ప్రజలను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసిపి నేతలకు లేదని ఎమ్మెల్యే తెలిపారు. పింఛన్లు క్రమంగా పెంచారని, ఫీజు రీయంబర్స్‌మెంట్ కోసం నేటికి విద్యార్థులు తిరుగుతున్నారన్నారు. జగనన్న కాలనీలు స్మశా నాలలో ఇచ్చారని, వైసిపి నాయకులు, కార్యకర్తలే లబ్ధిపొందారన్నారు. పిఎం కిసాన్ పథకంలో కేంద్రం ఇచ్చిన రాయితీని మాత్రమే రైతులకు ఇచ్చారని, ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదన్నారు. లిక్కర్ స్కాంలో వైసిపి నేత చెవిరెడ్డిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు చర్యని వైసిపి గగ్గోలు పెడుతున్నారన్నారు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 1,58,147 అక్రమ కేసులు బనాయించారని, ప్రశ్నించిన వారిని జైళ్లపాలు చేశారన్నారు. కర్నూలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసినట్లు ఎవరికి నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. సిఎం సతీమణిపై అసెంబ్లీ సాక్షిగా అనుచిత వ్యాఖ్య లు చేసినప్పుడు వైసిపి నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. ఒంగోలు నియోజకవర్గంలో గడప గడపకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఈనెల 2 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు. రోజుకి 30-50 ఇళ్లకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వివరించటంతో పాటు వైసిపి హయాంలో జరిగిన దురగతాలు ప్రజలకు వివరిస్తామన్నారు.

### గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి పరుగులు: జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్

జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఛైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ వేగంగా అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. గతంలో పంచాయతీలు నిధులు లేక నిర్లక్ష్యానికి గురయ్యాయని, డిప్యూటీ సిఎం వాటికి నిధులిచ్చి ఆదుకున్నారన్నారు. గిరిజన ప్రాంతాలలో డోలీలు లేకుండా చేశారని, పిఎం జన్‌ధన్ కార్యక్రమంలో చర్యలు తీసుకున్నారన్నారు. పాడి రైతులకు అండగా ఉంటారని, వారిని ఆదుకునేందుకు కృషి చేస్తామ న్నారు. సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, బిజెపి నాయకులు శ్రీనివాసరావు, టిడిపి నేతలు శింగరాజు రాంబాబు, టివి శ్రీరామ్మూర్తి, కామేపల్లి శ్రీనివాసరావు, శశికాంత్ భూషణ్ పాల్గొన్నారు.







# సంక్షోభంలోనూ మెరుగైన సంక్షేమం

**మొదటి పేజీ తరువాయి** దులుపుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి రూ.13 వేల రూపాయలు వేశారు. అందుకనే జగన్ రెడ్డిది తల్లికి మోసం పథకం, కూటమి ప్రభుత్వానిది తల్లికి వందనం పథకం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. త్వరలో అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వం తన వాటా జమ చేసిన వెంటనే రూ. 20 వేలు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి స్వామి తెలియజేశారు.



# మెనూను కచ్చితంగా అమలు చేయాలి



**మొదటి పేజీ తరువాయి** సరఫరా చేస్తున్నారు కదా, సన్న బియ్యంతో భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే మెనూ మార్చిన తరువాత ఇప్పుడు బాగా వుందని విద్యార్థులు తెలిపారు. వారాని కొకసారి మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించాలని తహ సీల్దార్, ఎంపిడిఓలను ఆదేశించారు. పాఠశాలలో ఈ సంవత్సరం, ఎన్రోల్మెంట్ ఎలా ఉంది, ఏ క్లాస్‌లో ఎంత మంది విద్యార్థులున్నారని, ఇతర వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు.

### రేషన్ షాపు సందర్శన

అనంతరం గార్లపాడు గ్రామంలోని రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్‌లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్‌ను స్వయంగా పరిశీలించారు. కార్డుదారులు, ఎంత రేషన్ సరఫరా చేసారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించే అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## బికెపాడులో కేంద్ర బృందం పర్యటన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూర పాడు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం జీ.సుధీర్, ఎమ్.ప్రశాంత్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్యం, మురుగు నీటి నిర్వహణ, తడి చెత్త- పొడి చెత్త సక్రమ నిర్వహణ, కంపోస్ట్ తయారీ గురించి, మరుగు దొడ్ల వినియోగం గురించి విచారణ చేసి కుటుంబముల వారితో విచారణ చేశారు. అంగన్వాడి సెంటర్లలో మరుగు దొడ్లు, పాఠశాలలో మరుగుదొడ్లు వినియోగం, పారిశుధ్య నిర్వహణ, ప్రార్ధన మందిరాలు, హెల్త్ సెంటర్లు వద్ద పారిశుధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి ఆయా గ్రామపంచాయతీకి ర్యాంక్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వలి బాబు ఏఈఈ, సర్పంచ్ మందా శాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, స్వచ్ భారత్ కన్సల్టెంట్ ఖాజావలీ, డిపిఆర్‌సి జి.సురేష్ బాబు, ఇంజినీరింగ్ సహాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లో ఆర్థిక భద్రతను ఇస్తున్నాయని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. పట్టణంలో ఎన్టీఆర్ భరోస పెన్షన్‌లను మంగళవారం పాపారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పని ఏకైక నాయకుడు చంద్రబాబుని అని అన్నారు. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పెన్షన్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేది టిడిపి ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమిషనర్ మహేష్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వెంకయ్యనాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పోరాట పటిమ, సేవాగుణమును ఆదర్శంగా తీసుకొని యువత ఆయన బాటలో పయనించాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు 76వ జన్మదిన శుభాకాంక్షలు డాక్టర్ లక్ష్మి తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాలలో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి ఆయన. శాసనసభ్యుడుగా, రాజ్యసభ సభ్యుడుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా కేంద్ర మంత్రిగా ఇలా ఏ స్థాయిలో పనిచేసినా ప్రజాసేవే పరమావధిగా వెంకయ్యనాయుడు భావించి పని చేశారని అన్నారు. అది ఆయన ప్రత్యేకత. ఆ విశిష్ట వ్యక్తిత్వమే ఆయనకు రాజకీయాలలో ప్రత్యేకతను సంతరించి పెట్టిందన్నారు. వెంకయ్యనాయుడు ఇలాంటి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# ఘనంగా చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మనసున్న మంచి మనిషి, ప్రజా సేవకుడు, అందరివాడు, అసలు సిసలైన టిడిపి నాయకుడు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య, టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగినవి. మండలంలో రాజకీయంగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న చంద్రశేఖర్ పార్టీ పటిష్టత కొరకు, కార్యకర్తల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నందున చంద్రశేఖర్ మనసున్న మనిషిగా, ప్రజా సేవకునిగా మండల ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రశేఖర్ గృహంలో చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినది.






మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు భారీ సంఖ్యలో చంద్రశేఖర్ జన్మదిన వేడుకలలో పాల్గొని చంద్రశేఖర్‌కు శాలువా కప్పి, పూల గుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కుటుంబ సభ్యుల మధ్య బర్త్డే కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం కుటుంబ సభ్యులు, నాయకులు కార్యకర్తలు చంద్రశేఖర్ కు కేకు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, టంగుటూరు టిడిపి పట్టణ అధ్యక్షుడు కామని నాగ శ్రీను, పంచాయతీ పాలకవర్గం సభ్యులు మక్కిన కోటేశ్వరరావు, కామని వెంకట్రావు, నాయకులు ఉమామహేశ్వరరావు, కామని శ్రీను, దాసరి సుబ్బారావు, దయానందం, రాము, పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిబి నియంత్రణకు ప్రభుత్వాలు కృషి: మంత్రి స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి టీబీ నివారణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. టీబీని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకనుగుణంగా కూటమి ప్రభుత్వ పని చేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## నిస్వార్ధ సేవకు నిదర్శనం వైద్యులు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి




దర్శి, మేజర్‌న్యూస్: వైద్యో నారాయణో హరి అంటారు. దేవుడు జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారు. అందుకే డాక్టర్లను దేవునితో సమానంగా ప్రతి ఒక్కరూ చేతులెత్తి మొక్కుతారని, వైద్యులు నిస్వార్ధ సేవకు, అంకితభావానికి ప్రతీకలుఅని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జూలై 1 ప్రఖ్యాత వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డా.బిదన్ చంద్ర రాయ్ పుట్టిన ,మరణించిన రోజు. వైద్యులు నిస్వార్ధ సేవకు, అంకితభావానికి ప్రతీకలు. ప్రతి ప్రాణం కోసం పోరాడే యోధులు వారు. వైద్యుడు తన చేతిలో కత్తిని పట్టుకొని ఉన్నప్పుడు, అది కేవలం ఒక ఆపరేషన్ మాత్రమే కాదు, ఒక జీవితాన్ని తిరిగి ఇవ్వడానికి దేవుడు ఇచ్చిన అవకాశం అన్నారు. డాక్టర్ల కృషి, త్యాగం సమాజానికి వెలకట్టలేనిది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించటంలో వైద్యులు చేస్తున్న కృషి మరువలేనిదని, కరోనా విపత్కర సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యులు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. అనారోగ్య సమస్యలతో, వైద్యం అందక ఏ ఒక్కరూ చనిపోకూడదని, మారుమూల గిరిజన గ్రామాల్లో సైతం పూర్తిస్థాయి వైద్య సేవలు అందాలన్నదే మా కూటమి ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. ఆంధ్ర రాష్ట్రం సంపూర్ణ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## ఇంజనీరింగ్ కార్మికులు మోకాళ్లపై నిరసన




రేపల్లె, మేజర్‌న్యూస్: కార్మికుల జీతాలు పెంచాలని,గత సంవత్సరం ఇంజనీరింగ్ కార్మికులకు 17రోజులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ కార్యదర్శి ఎన్.రవిబాబు డిమాండ్ చేశారు.మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్,సెమి స్కిల్డ్ వేతనాలు అమలుచేయాలని మున్సిపల్ కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.ఈ సందర్భ ంగా రవిబాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ వాటర్, పార్కు, వెహికల్ డిపో మెకానికులు, స్ట్రీట్ లైటింగ్,టౌన్ ప్లానింగ్,కంప్యూటర్ ఆపరేటర్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంపుదల చేయాలని అన్నారు,ఇంజనీరింగ్ (వాటర్,పార్క్ స్ట్రీట్ లైట్,వెహికల్ డిపో మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్స్ అందరికి తల్లికివందనం పథకం వర్తింపచే యాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం,జీవో నెంబర్ 36 ప్రకారం 24,500 వేతనం అమలు చేయాలని అన్నారు.సమస్యలు పరిష్కారం చేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా జూలై 4వ తేదీ నుండి అత్యవసర సేవలు కూడా బంద్ చేసి పూర్తిస్థాయి సమ్మెలోకి వెళ్తామని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రేపల్లె అధ్యక్షుడు డి. ప్రభాకరరావు,రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ నాయకులు ఎన్.రవి,కె.రాఘవేంద్రరావు, శివ,రవి, శ్రీను,గీత,అనూష సిఐటియు నాయకులు కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చీమకుర్తి, మేజరన్యూస్: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పేదల సంక్షేమమే తమ అజెండా అని ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ పేర్కొన్నారు.చీమకుర్తి మండలం లోని బండ్లమూడి పంచాయతీ పరిధిలోని కె. అగ్రహారం అంబేద్కర్ కాలనీలో ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు.. అంబేద్కర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు తన సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలోనే ప్రజా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయి



లో ప్రజలకు అందుతున్నాయి అన్నారు. ఎమ్మెల్యే బి. ఎన్. విజయకుమార్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే తో తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కే రాఘవేంద్ర, ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవరావు, యడ్లపల్లి రామబ్రహ్మం,ఆర్. అంకారావు, ఇ.ఏడుకొండలు, అత్యాల ఏసోబు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ కనిగిరి ఏడీఏగా జైనులాబ్దిన్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాల కులుగా షేక్ జైనులాబ్దిన్ మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఈవి రమణ సాధారణ బదిలీలలో భాగంగా ఎర్రగొండపాలెంకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం కనిగిరి మండల వ్యవసాయ అధికారిగా పనిచేయుచున్న షేక్ జైనులాబ్దిన్ కనిగిరి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.

# పొగాకు రైతులను ఆదుకుంటాం: కలెక్టర్



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మద్దిపాడు మండలం, గార్లపాడు గ్రామంలో గల పొగాకు కొనుగోలు కేంద్రంను సందర్శించి, పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు విధానాన్ని గురించి పొగాకు రైతులు, మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేసారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన బేళ్లను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పది ఎకరాల్లో పొగాకు సాగు చేపట్టడం జరిగిందని, ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆదుకోవాల్సిన అవసరం వుందని నాగులుప్పలపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రైతు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకును మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రైతులకు తెలియచేశారు. జిల్లా కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ, మద్దిపాడు తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుడు శ్రీనివాసరావు సేవలు మరువలేనివి




చీరాల, మేజర్‌న్యూస్: విద్యతో పాటు మానవతా విలువలు బోధించి ఎంతో మంది భావి భారత పౌరులను తయారు చేసిన యార్లగడ్డ శ్రీనివాసరావు సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ మురళి అన్నారు. చీరాల వైవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకునిగా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాసరావు పదవి విరమణ సందర్భంగా కళాశాలలో మంగళవారం సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని హాజరైన ప్రిన్సిపల్ మురళి మాట్లాడారు. 39 సంవత్సరాలుగా అధ్యాపకునిగా పనిచేస్తూ చీరాలలో ఎంతోమంది విద్యార్థుల జీవితాలకు శ్రీనివాసరావు బాటలు వేశారన్నారు. విద్యార్థులకు విద్యని ప్రతి అధ్యాపకుడు అందిస్తారని, అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఆయన కష్టపడి నేర్చుకుని విద్యార్థులకు నేర్పించి యువ అధ్యాపకులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. సభలో స్టాఫ్ రెప్రజెంటేటివ్, చిన్నారావు, రిటైర్డ్ ప్రిన్సిపల్స్, బ్రహ్మయ్య, సాంబశివరావు, రిటైర్డ్ అధ్యాపకులు మాధవరావు, రంగానాయకులు, రఘునాధరెడ్డి, కామర్స్ హెడ్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# 'సుపరిపాలనలో తొలి అడుగు' విజయవంతం చేద్దాం

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్లు ఇన్చార్జిలతో సమావేశం అయ్యారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో, వృద్ధులు, వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షించి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామ వార్డుల్లో సంపూర్ణంగా జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సంబంధిత వార్డు, గ్రామాలలో ప్రతి కుటుంబానికి దగ్గరకు వెదలి ఫోటోను తీసి వాటిని 'మై టిడిపి యాప్'లో ఇన్స్టాల్ చేయాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు డబ్బులను ప్రభుత్వం వెంటనే జమ చేయాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగం చీరాల నియోజకవర్గం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం చీరాల వ్యవసాయ కార్యాలయం వద్దకు రైతులతో కలిసి చేరుకుని అధికారులతో ఆయన మాట్లాడారు. సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేసే ఆరు నెలలు గడుస్తున్నా.. నేటికీ రైతులకు ఖాతాలో రూపాయి కూడా జమ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ తిరిగిన అధికారుల మాత్రం ప్రభుత్వం డబ్బులు జమ చేయాల్సి ఉందని చెబుతున్నారన్నారు. మరల వ్యవసాయ పనులు ప్రారంభించే సమయం వచ్చిందని ఇప్పటికీ కూడా ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోతే పనులు ఏ విధంగా మొదలు పెట్టాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను గుర్తించి డబ్బులను జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రరావు, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## పండుగలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం జులై 1 తెల్లవారుజాము నుంచే ప్రారంభమయ్యింది. యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అధికారులు కలిసి లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. యర్రగొండపాలెం మండలంలోని చిన్నబోయలపల్లిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం సభా ప్రాంగణ స్థల పరిశీలన



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈనెల 4న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన నేపథ్యంలో తాసిల్దార్ చిరంజీవి తో కలిసి సభ ప్రాంగణా నికి స్థలాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సీఐ సుబ్బారావు, బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు. టౌన్, రూరల్, ఎస్సైలు, సైదు బాబు, అంకమ్మరావులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: ఎమ్మెల్యే బిఎన్

### పట్టణ మెప్మా రిసోర్స్‌పర్సన్స్‌కు ట్యాబుల పంపిణీ



చీమకుర్తి,మేజర్‌న్యూస్: పట్టణంలో మెప్మాలో ఉన్న 19మంది రిసోర్స్ పర్సన్స్‌కు ట్యాబులు పంపిణీ, డీజి లక్ష్మి లకు బయోమెట్రిక్ లు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పొట్లూరి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి నినాదాలతో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియపరిచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఈట్యాబులు పంపిణీ చేయడం ద్వారా ప్రతి ఒక్క కుటుంబ సభ్యుల వివరాలు ఈ ట్యాబ్లో నిక్షిప్తం చేస్తూ వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆర్పీలను మెప్మా సిబ్బందిని ఆ విధంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డీజీ లక్ష్మీ పథకం కింద ఐదుగురు మహిళలకు బయోమెట్రిక్ మిషన్లు పంపిణీ కూడా చేయడం జరిగినది వారు ఈ డీజీ లక్ష్మీ ద్వారా 250 రకాల సేవ లు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, యూనిట్ ఇన్చార్జి యడ్లపల్లి రామబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, గంగాధర్, తాతినేని శ్రీరామ్, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు,మెప్మా సిబ్బంది ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోశం మధుసూదన్‌రెడ్డికి ఎమ్మెల్యే బూచేపల్లి జన్మదిన శుభాకాంక్షలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: బూచేపల్లి కుటుంబానికి అత్యంత సన్నిహితులు, మండల మాజీ ఎంపీపీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోశం మధుసూదన్‌రెడ్డికి ప్రకాశం జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, స్నేహితులు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వినియోగదారుల కార్యవర్గ సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వినియోగదారుల కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన వద్దే వీరారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశం. ఈ సమావేశంలో కాశిరెడ్డి కుంటలో నగర పంచాయతీ వారు ఏర్పాటుచేసిన జిమ్ పరికరములు వృధాగా ఉండిపోయాయన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కాశి నాయన కుంట ఆలయంలో గల భవనం ఎందు జిమ్ పరికరములు ఏర్పాటుచేసిన ఎడల పిల్లలు దాన్ని వినియోగించు కుంటారు. రాచర్ల గేటు దగ్గర ఫైబర్ బ్రిడ్జి నిర్మించవలెను. ముఖ్యంగా అంబులెన్స్ 108 పేషెంట్లకు ఇబ్బంది కలుగుతుంది. ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. పొట్టి శ్రీరాములు సెంటర్లోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర సిసి రోడ్డు దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నగర పంచాయతీ పరిధిలోని సర్వీస్ ఆటోలు ప్రవేశపెట్టవలసినదిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడతల రమేష్ రెడ్డి. వెంకటేశ్వర్లు, కొండయ్య, వీర రాఘవరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల, నరవ బైనపల్లిలో పని చేయుచు పదవి విరమణ పొందిన కేతనబోయిన రామాంజనేయులని గిద్దలూరు పట్టణంలోని వారి స్వగృహంలో టిడిపి సీనియర్ నాయకులు ఓ. వెంకటయ్య , గిద్దలూరు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బాల ఈశ్వరయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ చంద్రశేఖర్ యాదవ్, వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్, టిడిపి నాయకులు మహానంది, సంపత్ కుమార్ రెడ్డి దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## హాజీపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం పంచాయతీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పెన్షన్ ఒకటవ తారీకు ఉదయం 7 గంటలకు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరికే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రూన్సీ, తెలుగుదేశం పార్టీ నాయకులు గాయం రామిరెడ్డి, గాయం సుబ్బయ్య, కుందూరు నారాయ ణరెడ్డి, బెంజిమెన్ వీరనారాయణ, ప్రసాద్, తాతపూడి బుజ్జి, గాయం సుధా కర్ రెడ్డి, ఈశ్వరయ్య, సర్పంచ్ యరంరెడ్డి సుబ్బమ్మ, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చేరే విద్యార్థినీ, విద్యార్థులు వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాలలో డాక్టరేట్, అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యా బోధన జరుగుతుందన్నారు. కళాశాలలో బిఏ, బీకాం కంప్యూటర్స్, బిఎస్సి కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని కనిగిరి ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

# సంక్షోభంలోనూ ఆగని సంక్షేమం: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సంక్షోభంలోనూ ప్రజలకు, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటవ తేదీనే నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 7వ వార్డులోని, కొంగలవీడు రొడ్డులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికీ తిరిగి, లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో రూ.1000లు పెంచిన ఘనత చంద్రబాబుదేనని, ప్రతి నెల 1వ తేదీనే వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ. 15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతి పెద్ద సంక్షేమ రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఇది పేదల ప్రభుత్వం, పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణ, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## మా ప్లాంట్ నుంచి వచ్చే నీరు శుద్ధిమైనవి




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వేమవరంలో నున్న తరణి బేవరేజెస్ మినరల్ వాటర్ ప్లాంట్ పై ఇటీవల ఒక ప్రముఖ దిన పత్రికల్లో వచ్చిన ఆరోపణలపై సంస్థ యాజ మాన్యం ఖండన వ్యక్తం చేసింది. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మా ప్లాంట్ నుంచి వెలువడే నీరు పూర్తిగా శుద్ధి చేయబడినదని.ఎటువంటి రసాయనాల వాడకం ఉండదన్నారు.ఈ ఆరోపణలు నిజానికి పూర్తిగా విరుద్ధమైనవని వారు తెలిపారు. ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముందు,ఒంగోలులో ని బిఐఎస్ అప్రూవ్డ్ ప్లాంట్‌ను సందర్శించటం జరిగిందని తెలిపారు. "అక్కడ కూడా విడుదలయ్యే నీటిని రైతులే అడిగి తీసుకుని వ్యవసాయానికి వాడుతున్నార న్నారు.అదే విధంగా మా ప్లాంట్ నీరు కూడా హానికరం కాదు," అని వారు పేర్కొన్నారు. అధికారుల సూచనల మేరకు ప్లాంట్ నుంచి వచ్చే నీరు అంతా మా స్వంత భూమిలోకి మళ్లి స్తున్నామని యాజమాన్యం స్పష్టం చేశారు."మా ప్లాంట్ బి ఐ యస్ మరియు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నిబంధనల ప్రకారం నడుస్తోందన్నారు.నీటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేదని వివరించారు.ప్లాంట్‌లో పనిచేసిన సిబ్బంది మాట్లాడుతూ "ఈ సంస్థ వల్ల మాకు ఊరిలోనే ఉపాధి దొరికిందన్నారు.కుటుంబాల పోషణకూ వాటర్ ప్లాంట్ మద్దతిస్తోందని,రసాయనాలు వాడుతున్నట్లు,కలుషిత నీరు విడుదలవుతోం దని చెప్ప బడుతున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధం,"మని తెలిపారు.

## కష్టపడి చదివితే మంచి ఫలితాలు





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించ వచ్చు అని వైష్ణవి నర్సింగ్ హోమ్ అధినేత ప్రముఖ వైద్యం పేరు డాక్టర్ ఏవి సుబ్బారావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా పేటేరు జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.వి. మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు రెక్కల కష్టం చేసి చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్‌బాబు మాట్లాడుతూ కింద స్థాయి నుంచి కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి పట్టణంలో దశాబ్దాల కాలం నుంచి మంచి వైద్యం అందిస్తూ విద్యార్థులను ప్రోత్స హిస్తూ డాక్టర్ మంచితనాన్ని చాటుకుంటున్నా రన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: సమాజం ఒక ప్రార్థనా స్థలం, ప్రజలే నిజమైన దేవుళ్లు అనే స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మండల తెదేపా నాయకులు అన్నారు. మండలంలోని చిన్నగంజాం గ్రామంలోని మసీదు పేట, ఇస్లాంపేట మా యా బజార్, చుండి బజారు, మెయిన్ బజార్ నందు తెదేపా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయం చేసుకు ంటూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటుమర్రి రామ సుబ్బారావు, ఆజాద్, జిలాని మేస్త్రి, కోట శివరామకృష్ణ, భయ్యా సతీష్, తుమ్మలపెంట జయరావు, సందు శ్రీనివాసరావు, గంట వెంకటనారాయణ, పల్లపోలు లక్ష్మీనారాయణ, శిఖరం సూరి, నబీషా, ఖాదర్, అన్వర్, సలాం, బాజీ, మహేష్, మన్యం పద్ము, గుడిపాటి సుబ్బారావు, మాచవరపు రామాంజనేయులు, మాచవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎస్సై రమేష్ తెలిపారు. మంగళవారం మండలంలో చిన్నగంజాం గ్రామ సర్వే నెంబర్ 829 ప్రభుత్వ సోన పోరంబోకు నందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న కేంద్రన్న తహశీల్దార్, ఎస్సై తన సిబ్బందితో కలసి సందర్శించి భవిష్యత్‌లో ఎలాంటి రవాణా జరగకుండా జెసిబి తో కట్టలు వెయ్యటం జరిగింది. ఇ సందర్భంగా తహశీల్దార్ జె.ప్రభాకరరావు మాట్లాడుతూ మండలంలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీస్‌శాఖను సమన్వయం చేసుకుంటూ కఠనచర్యులు తిసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎస్సై యస్.రమేష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.దానియేలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీ చేసిన వెంకటరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పింఛన్లు పంపిణీలో వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా ఒకటవతేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీచేసి రికార్డు సృష్టించినట్లు అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీని పండుగ వాతావరణంలా ఒక్కరోజులోనే పంపిణీ చేసిన టిడిపి కూటమి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, టిడిపి నాయకులు కత్తులపల్లె వెంకటరెడ్డి, బి.రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జననేతకు ఘన నివాళి

**బొల్లా మాల్యాద్రి చౌదరి జీవితం ఆదర్శం**

**నమ్మిన వారిని వదలని నాయకుడిగా గుర్తింపు**

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి అంకితంగా సేవలందించిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు బొల్లా మాల్యాద్రి చౌదరి 63వ జయంతి వేడుకలు మంగళవారం పామూరులో ఘనంగా నిర్వహించారు. టిడిపి ఎస్సీ సెల్ పామూరు మండల అధ్యక్షుడు డోలా శేషాద్రి నేతృత్వంలో శేష మహల్ ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాల్యాద్రి సేవలను స్మరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. నమ్మినవారిని ఎప్పటికీ వదలను అనే ఆయన మాటలు నేటికీ కార్యకర్తల హృదయాల్లో వినిపిస్తూనే ఉన్నాయి. పదవికి మించిన బాధ్యతను మాల్యాద్రి స్వీకరించారని ప్రతి కార్యకర్తకు అండగా నిలిచారని నాయకులు గుర్తు చేశారు. సమస్య ఎదురైనా వెనకడుగు వేయని నాయకత్వం ఆయనదేనని కార్యకర్తలు పేర్కొన్నారు. జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి ఎస్సీ సెల్ పామూరు మండల అధ్యక్షుడు డోలా శేషాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, వింజం మధుబాబు, పోక వినోద్, షేక్





ఖాజా రంతుల్లా, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, పత్తు మస్తాన్, తడికమళ్ళ సుబ్బారావు, గుత్తి మహేష్, యలమందల రహీముల్లా, పిష్ రంతుల్లా, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, నొస్సం నాగేంద్ర చారి, నారాయణ, మల్లికార్జున, మోబినా మౌలాలి, బత్తుల సత్యం, తోట రవి, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బెల్లంకొండ విజయలక్ష్మి



పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడ ఎస్ఎస్ కాన్వెక్షన్ హాల్ లో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పివిఎన్ మాధవ్ ను బిజెపి ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాధవ్ తనదైన శైలిలో ప్రజలతో కలిసి పనిచేసి దశాబ్దాల పాటు పార్టీలో ఉన్నప్పటికీ ఎలాంటి మచ్చ లేకుండా, తన రాజకీయ వారసత్వాన్ని, నాన్న పేరు ప్రతిష్టలను కాపాడుకుంటూ మంచి పేరు సంపాదించారన్నారు. కుల మత, వర్ణ, వర్గాలకు అతీతంగా పార్టీ కోసం అందర్నీ కలుపుకొని, పెద్దల అనుభవాలను తీసుకుని భారతీయ జనతా పార్టీకి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతారన్నారు. వారి స్ఫూర్తిని తామంతా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

## ఒకటో వార్డులో పెన్షన్ అందజేసిన కూటమి నేతలు



చీరాల,మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలమేరకు చీరాల మున్సిపాలిటీ పరిధి 1వ వార్డులో జూలై నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పలువురు కూటమి నేతలు అందజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ పెంపుదల చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల నాగేశ్వరరావు, నూతక్కి ఏసోబు, దావులూరు మోషే, అమర్తపూడి నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి కౌలు రైతు పంట సాగుదారు ధృవపత్రం పొందాలి: ఆర్డీఓ



చీరాల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంట సాగు దారుల చట్టం పై ప్రచార కార్యక్రమాన్ని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ప్రారంభించారు. చీరాల వేటపాలెం మండలాలలో జరగనున్న ఈ ప్రచార కార్యక్రమం సిసిఆర్‌సి పైన కౌలు రైతులకు అవగాహన కల్పించి ఈ చట్టంపై భూ యజమానులకు ఉన్న అపోహలను తొలగించుటకు దోహదపడుతుందని ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కౌలు రైతుకు పంట సాగు దారు ధ్రువ పత్రాలు పొంది ప్రభుత్వం ద్వారా బ్యాంకుల ద్వారా చేకూరే ప్రయోజనాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాదెండ్ల కోటేశ్వరరావు, వివిధ సచివాలయాల సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పెన్షన్ వృద్ధులకు వరం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు, పెద్ద గొల్లపల్లి, దాసరిపల్లి, హనుమంతపురం, సీతారాంపురం తదితర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హనుమంతుడిపాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, గొల్లపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు పగడాల శ్రీనివాసులు రెడ్డి, దేవిరెడ్డి కృష్ణారెడ్డి, మాలపాటి ఆంజనేయులురెడ్డి, అబ్రహం లింకన్, మండల తెలుగుదేశం నాయకులు చీకటి వెంకట సుబ్బయ్య, కూరాకు బాల నారాయణ, సుమిత్ర, తిరుపతిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ

పంగులూరు, మేజర్‌న్యూస్: వృద్ధులు వికలాంగులకు అండగా ఉండడం కోసం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారద్యంలో అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారని మండల నాయకులు గరిమిడి జగన్మోహన్‌రావు అన్నారు. మండలంలోని ముప్పవరంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. రాష్ట్ర



అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.




## రైతులు పంట బీమాను సద్వినియోగం చేసుకోండి

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ఖరీఫ్‌లో సాగుచేస్తున్న రైతులకు అందించే బీమాపథకాలపై అవగాహన పొందాలని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేణంగివరం, కశ్యపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, పత్తి పంటలకు బీమా వర్తిస్తుందని, రైతులు ప్రీమియంలపై అవగాహన పొంది, అవకాశాలయ నద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రసాయన రహిత సేద్యానికి సిద్ధం కావాలని రసాయనిక ఎరువుల వినియోగు తగ్గించేందుకు పచ్చిరొట్ట పంటలు సాగు చేసి పూత దశలో భూమిలో కలుపి దున్నాలి అన్నారు. రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా మొక్కకొన్ని అపరాలు, పత్తిసాగుపై మొగ్గుచూపాలన్నారు. ఈసమావేశములో నారాయణస్వామి, వ్యవసాయ సహాయకుడు కె.శివాని రైతులు పాల్గొన్నురు.

## జాండ్రపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేసిన ఏఎంసి డైరెక్టర్



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య ఆదేశానుసారం చీరాల మండలం జాండ్రపేటలో సచివాలయ సిబ్బందితో కలిసి ఎయంసి డైరెక్టర్ పింజల శైలజ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలో పెద్దపండుగ వాతావరణం ఉంటుందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం సాహసం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 4 వేలు పెంచిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 'డాక్టర్స్ డే' వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలకేంద్రమైన సిఎస్ పురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ మహేష్, డాక్టర్ మురళి కేక్ కటింగ్ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యసంరక్షణకు వైద్యులు భగవంతుడతో సమానమని సమాజంలో డాక్టర్లకు అత్యంత గౌరవం కీర్తిప్రతిష్ఠలు ఉంటాయని డాక్టర్లు ప్రాణదాతలు అని తెలిపి వైద్యాధికారులకు జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులతో స్మశాన వాటికల అభివృద్ధి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ పరిధిలో గల హిందూ స్మశాన వాటికల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం పనులతో అభివృద్ధి చేసుకోవాలని ఆయా పంచాయతీలకు మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ నాయక్ తెలిపారు స్మశాన వాటికల అభివృద్ధికి ఆయా పంచాయితీలు తీర్మానం చేసుకుని ఎండిఓ కు గాని తన ఆఫీసు నందు గాని సంప్రదించాలని ఆయన కోరారు.

# నేటి నుంచి ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేడు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భనవం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 2,3,4,5 తేదీల్లో పర్యటించే మాగుంట షెడ్యూల్‌ను తెలిపారు. నేడు సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 6.30కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 7.30సా – ఒంగోలులో మాగుంట కార్యాలయం లో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 3 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 3వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యా లయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 గంటలకు కొండపి నియోజకవర్గంలో పలు గ్రామాలలో జరుగు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో సాంఘిక శాఖ మంత్రి, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామితో ఏ.పి.మారీటైం బోర్డు చైర్మన్, దామచర్ల సత్యతో కలసి పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5గంటలకు ఒంగోలులో ప్రకాశం భవన్‌లోని కలెక్టర్ కార్యాలయం లో మామిడిపాలెం, అన్నవరప్పాడు లోని గుడిసె వాసులు నివాసం వుండే రైల్వే స్థలానికి మార్కెట్ విలువ నిర్ణయంపై జిల్లా మరియు రైల్వే అధికారులతో జరుగు సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 4వతేదీన 8 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30గంటలకు మార్కాపురం మండలం గొట్టిపడియ గ్రామం వద్ద జలజీవన్ మిషన్ పథకం క్రింద జిల్లాలో 18మండలాలలోని 578 గ్రామాలలో ఇంటింటికి కుళాయి ఏర్పాటుపై జరుగు శిలాఫలకం ఆవిష్కరణ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌తో కలసి పాల్గొంటారు. 5వ తేదీన ఉదయం 9 గంటలకు రాచర్ల మండలంలోని జే.పి. చెరువు గ్రామంలో నెమిలిగండ్ల రంగనాయకస్వామివారి దేవస్థానంలో పూజ కార్యక్రమం, దేవస్థాన అభివృద్ధికి సంబంధించి అటవీశాఖ అధికారులతో జరుగు సమావేశంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డితో కలసి పాల్గొంటారు. ఉదయం 11గంటలకు గిద్దలూరు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఏర్పాటుచేయు పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలియజేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ

## ఇసుకదర్శిలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. ఎమ్మెల్యే ఏలూరి విక్రమ్ నారాయణతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. కొద్దిసేపు వారితో ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతినెల పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. వృద్ధులకు ఎన్టీఆర్ పెన్షన్లు భరోసాగా నిలుస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంతకు ముందు రెండు నెలల పింఛన్ బ్యాలెన్స్‌ను కూడా కలిపి అందజేశామని గుర్తుచేశారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు.

# ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్ : నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం స్థానిక గీతాంజలి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి కళాశాల కరస్పాండెంట్ భాగ్యలక్ష్మి ప్రజలకు డాక్టర్లు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులు డాక్టర్ల యొక్క గొప్పతనాన్ని వారు సమాజానికి అందించే సేవలను స్కిట్స్ మరియు నృత్యాలు రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్స్ పలువురిని ఎంతగానో అలరించాయి. భవిష్యత్తులో డాక్టర్లు కావాలనుకునే విద్యార్థులు కలలు నెరవేరాలని అధ్యాపకులు దీవించారు. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండ్ కే.భాగ్యలక్ష్మి, డైరెక్టర్లు దుర్గాప్రసాద్, అలేఖ్య ,ప్రజ్వల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి





## నేటి నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు'

## కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరించాలి

## తొలుత 5, 6 డివిజన్లలో ఇంటింటికి వెళ్తా: ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు ఒంగోలు నగరంలోని పిఏజి ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ 'సుపరిపాలనలో తొలి అడుగు' నేపథ్యంలో నెల రోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎన్నికల్లో 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారని, దీనికి ప్రధాన కారణం గత పాలకులకు అహంకారం, వారి పని విధానమని, అందుకే మనల్ని పెద్దఎత్తున ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఈ గెలుపు వెనుక కార్యకర్తల కష్టం ఎంతో ఉందని, మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వివరించారు. రెండో తేదీ నుంచి నేను కూడా ప్రతిరోజు డివిజన్‌లో గాని గ్రామంలో గాని పాల్గొనడం జరుగుతుందన్నారు. ముందుగా 5, 6 డివిజన్లలో పాల్గొంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క బూత్ కన్వీనర్, యూనిట్ కన్వీనర్ మీ బూత్ పరధిలో అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి చేసిన పనులను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కూటమి పాలనలో ప్రజలంతా ఆనందం

## సంక్షోభంలో కూడా ఆగని సంక్షేమం

## 49 డివిజన్‌లో ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి సుపరిపాలన అన్నీ వర్గాల ప్రజలంతా ఆనందంగా ఉన్నారని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం నగరంలోని 49వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం దామచర్ల మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. దామచర్ల వెంట పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వరరావు, మదన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేయర్ సుజాత జన్మదిన వేడుకలు

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మేయర్ గంగాడ సుజాత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. టిడిపి శ్రేణులు మధ్య మేయర్ బర్తడే కేక్‌ను కట్ చేశారు. మేయర్‌కి దామచర్ల పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, తెలుగు మహిళలు ఉన్నారు.





# గిరిజన భవనాలను ఆధునీకరిస్తాం

## అవసరమైన మౌళిక వసతలను ఏర్పాటు చేస్తాం

## నగరంలో గిరిజన భవనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని గిరిజన భవనాలను ఆయా సామాజిక వర్గాల సంస్కృతి ప్రతిబింబించేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఆమె ఈ భవనాన్ని సందర్శించారు. ప్రాంగణం మొత్తం కలియతిరిగి ఇందులోని వసతులను పరిశీలిం చారు. వాటి స్థితిగతులను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. మున్సిపాలిటీ నుంచి నీటి కనెక్షన్ కావాల్సి ఉన్నదని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర చాలని, భవనంలో ఏసీలు, ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నదని చెప్పారు. అదేవిధంగా భవనం వెనక వైపునకు జీజీహెచ్ ప్రాంగణంలో నుంచి ప్రవేశించేలా ఒక గేటును కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలను కలెక్టరుకు అందించారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఉన్నదని, ఈలోగా ఈ భవనాన్ని ఆధునీకరించి అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయిలో మౌలిక వసతులు సమకూర్చిన తరువాత ప్రైవేటు కార్యక్రమాలకు కూడా ఈ భవనాన్ని అద్దెకు ఇవ్వడం ద్వారా నిర్వహణకు అవసరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారిని కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డ్వామా పి.డి. జి.జోసఫ్ కుమార్, గనుల శాఖ డి.డి. రాజశేఖర్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ ఐసయ్య, ఏపీఈడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, తహసిల్దార్ మధుసూదన్ రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# హామీలు అమలు చేయాలి: సిపిఎం

దర్శి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శంకరాపురం గ్రామంలో జరుగుతున్న సిపిఎం ముండ్లమూరు మండల సభ్యుల క్లాసుల క్లాసులకు హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ నిరుద్యోగులకు రూ.3వేలు జీవన భృతి, అన్నదాత సుఖీభవ ఉచిత బస్సు వంటి పథకాలను కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఇంకా అమలు చేయలేదని 2023లో జగన్ ప్రభుత్వం ఆపిన అసైన్ పట్టా భూముల ఆన్లైన్‌ను ఇప్పటికీ చేయకుండా ఆపడం వల్ల దళిత గిరిజన బీసీ పేదలు ప్రభుత్వ పథకా లను సద్వినియోగం చేసుకోవటం లేదని బ్యాంకుల ద్వారా రుణం పొందటానికి అర్హత లేకుండా పోతుందన్నారు. సిపిఎం మండల కన్వీనర్ వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో నాబార్డ్ ప్రారంభించిన లిఫ్ట్ ఇరిగేషన్లు మొత్తం మూలన పడ్డాయని వెంటనే ప్రభు త్వం జోక్యం చేసుకొని వాటన్నింటినీ రిపేర్లు చేయించి వ్యవసాయ భూము లకు సాగునీరు అందించే లాగా చర్యలు




తీసుకొని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ క్లాసు లకు మండల సీనియర్ నాయకులు బోడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించగా పంట ఏడుకొండలు రాజా రమేష్, ఎర్రయ్య, హనుమయ్య, సుబ్బారావు, మీరావలి, జయమ్మ, మల్లేశ్వరి తదితరులు హాజరయ్యారు.



# ఈ ఏడాది రైతులు పొగాకు సాగు చేయవద్దు

అద్దంకి, మేజర్‌న్యూస్: రైతులు ఈ ఏడాది పొగాకు పంటను సాగు చేయవద్దని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయం తెలిపారు. మండలంలోని వెంపరాల మరియు చక్రాయ పాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పొగాకు సాగు చేయవద్దని, ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులు పంట సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని సూచించారు.పొగాకు బదులు అపరాలు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ఆపన్నులకు సేవ చేయడమే మా లక్ష్యం
## - బి.మోహన్ రావు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురిలో నివాసం ఉంటున్న మలిశెట్టి శైలిజ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పరిస్థితులను గుర్తించి బట్ట మోహన్ రావ్ పుష్ప వల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం శివాలయం ప్రాంగణంలో ఆమె తండ్రి కుమార స్వామికి 5వేలు రూపాయల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ రావు మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయటం, చదువుకు, అనారోగ్యానికి గురైన వారికి ట్రస్ట్ గత కొన్నేళ్లుగా చేయూ తను అందిస్తుందని చెప్పారు. అనంతరం 60 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు గుత్తి పరంజ్యోతి, సత్రం రోహిణి కుమార్ పేదలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోటి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కందులూరు గ్రామంలో గల ఉన్నత పాఠశాలను మంగళవారం కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలను దీటుగా తీర్చిదిద్ది ఉన్నత ఫలితాలను సాధించాలన్నారు. అలాగే విద్యార్థులు ఉన్నత స్థానానికి రావటానికి ఎలా ప్రయత్నం చేయాలో తెలిపారు. ఈ సంవత్సరం ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ అయినందున ఉపాధ్యాయులు కష్టపడి పని చేయాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏకరూప దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చేలాగా చూడాలని తెలిపారు. పాఠశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులు నూటి శాతం హాజరవున్నట్లుగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు జి.సుబ్బారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# పెన్షన్ పంపిణీలో తెదేపా నేతలు

అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెదేపా, బిజెపి నేతలు పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అద్దంకి పురపాలక సంఘ 8వ సచివాలయ పరిధిలోని 15,16 వార్డులలో సచివాలయ సిబ్బంది, స్థానిక నేతలు కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 15 వార్డు ఇంచార్జ్ చుండూరి మురళీ సుధాకరరావు, నాయకులు అంకం నాగరాజు, కురిచేటి వెంకట సుబ్బరావు (చిన్ని), చామర్తి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, బాణాల రవి, బొప్పూడి లక్ష్మీనారాయణ, 16 వవార్డు నాయకులు యర్రాకుల రామాంజనేయులు, బి.జె.పి అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబువిరాట్, ప్రధాన కార్యదర్శి చేబ్రోలు విద్యాసాగర్ పాల్గొన్నారు.



# పేదల డాక్టర్ నోవా అజయ్‌కుమార్

చీరాల, మేజర్‌న్యూస్: సేవ భావంతో నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తున్న డాక్టర్ నోవా అజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించడం ఆనందంగా ఉందని దళిత మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ నోవ అజయ్ కుమార్ ను వైద్యశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సామాజిక న్యాయం పట్ల నిబద్ధతతో, వివిధ సామాజిక వర్గాలకు అందుబాటులో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ నోవా అజయ్ కుమార్ సన్మానానికి అర్హుడని అన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులు రాజ్యమేలు తున్న సమయంలో పేదలకు అందుబాటులో ఉంటూ నేటికీ పది రూపాయల ఒపితో వైద్య సహాయం చేస్తున్న డాక్టర్ నోవా వైద్య వృత్తికి గౌరవం తెచ్చారని అన్నారు. ఈ కార్యక్ర మంలో పులిపాటి బాబురావు, దిలీప్, మల్లెల బుల్లి బాబు, చిరంజీవి, రమేష్, రేవంత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు కార్డులు తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలు దక్కాలంటే కౌలుకు భూమి తీసుకున్న రైతులు తప్పని సరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ అన్నారు. మండలంలోని గోసులవీడు, ఏరువారిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామ రైతులతో కలిసి గత సంవత్సరం వేసిన పంటలు గురించి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలుకు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు మీకు సంబంధించిన విఆర్వో, విఏఏ సంప్రదించి తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ డ్రిప్పు, స్ప్రింక్లర్లు 90 శాతం రాయితీతో ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ రైతులు జీఎస్టీ చెల్లిస్తే సరిపోతుందని తెలియజేశారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలు, పూల మొక్కలు, కూరగాయల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన నారు పెంచాలి: వ్యవసాయ అధికారి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క రైతు ఆరోగ్యవంతమైన నారు పెంచాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గరువుపాలెం, కళ్లిపాలెం, గ్రామాలలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడి పోసేముందు కిలో విత్తనాలకు మూడు గ్రాముల కార్బన్డేజం (భవిష్టన్) తో విత్తన శుద్ధి వల్ల అగ్గి తెగులను నివారించవచ్చు అన్నారు. రైతు ఎంచుకునే విత్తనం బట్టే దిగుబడి ఆధారపడి ఉంటుందని కాబట్టి మంచి విత్తనాలు ఎంచుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే కౌలుకు సాగు చేసే ప్రతి రైతు కౌలు కార్డు తీసుకోవాలని మరియు రైతు సేవా కేంద్రాలలో కేజీకి రూ 5 చొప్పున సబ్సిడీపై వరి విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ఎన్. జాన్ బి కె. వరప్రసాద్, విఎఎ లు, గ్రామ ప్రజలు ,రైతులు, పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో టవర్ వర్కుల కారణంగా కనిగిరి టౌన్ 1 ఫీడర్‌లో బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని పట్టణ విద్యుత్ ఏఈ పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు రోడ్డు, నక్కల తిప్ప, తీగలగొంది, ఎంఎస్సార్ రోడ్డు, వరమ్మ కొట్టు, కాశినాయన గుడి, ఎమ్మెల్యే ఉగ్ర వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.



# పిల్లల ఎత్తు, బరువు ప్రతినెలా నమోదు చేయాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువులను,ఎత్తులను ప్రతినెల రికార్డులలో నమోదు చేయాలని కొల్లూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ రజని అన్నారు.మంగళవారం కొల్లూరు గౌడపాలెం అంగన్ వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తులు, బరువులను సూపర్వైజర్ రజని పరిశీలించి రికార్డులలో నమోదు చేయించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రజని మాట్లాడుతూ ప్రతినెల అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రాలలోని పిల్లల పెరుగుదల గురించి తల్లులకు సమాచారం ఇవ్వాలన్నారు.పిల్లలకు ప్రతిరోజు గుడ్డు,పాలు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు.గర్భవతులకు,బాలింతలకు పౌష్టికా హార వస్తువులను క్రమం తప్పకుండా అందించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలపై కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు.అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.తక్కువ బరువున్న పిల్లలకు ఎక్కువ పౌష్టికాహారాన్ని అందిం చాలన్నారు.సమావేశంలో అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి,తల్లులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పరిపాలనలో పరిపూర్ణం. ఆర్థికంలో అండగా ఉంటూ కూటమి ప్రభుత్వం పరిపాలన పేదల సంక్షేమ కుటుంబాలకు నిలువెత్తు రూపంగా ఆదర్శమై నిలుస్తుంది. అధికారం రాకముందే పేదలకు అండగా ఉంటూ అన్ని విధాల ఆదరిస్తామంటూ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి నెల 1 తేదీన పింఛన్ల పండుగ పేరుతో పేదల కుటుంబాలకు వెలుగులు నింపుతున్నారు. ఇందులో భాగంగా తర్లుపాడు మండల కేంద్రంలో పలువురు పింఛన్, లబ్ధిదారులకు కూటమి నేతల చేతులమీదుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కూటమి నేతలే స్వయంగా వృద్ధుల, వికలాంగులఇంటికెళ్లి పెన్షన్లు అందజేశారు. ప్రతి లబ్ధిదారుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటాం అని వారు హామీ ఇచ్చారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పెన్షన్ లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు సుధీర్, దుర్గ భవాని, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల పెద్దకాశయ్య, సీనియర్ నాయకులు గోను వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు గుంటు. రత్నకుమార్, బూతు ఇన్చార్జిలు షేక్ కాసిం వలి, వనపర్తి. నాగేంద్ర, పులుకూరి జాన్ బనియన్, బొప్ప రాజు శ్రీకర్, పలువురు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## గన్నవరం, రాళ్లపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మంగళవారం మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గన్నవరం, పి. రాళ్ళపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ అధికారి శిల్ప మాట్లాడుతూ కంది పంట వేసే ముందు ఖచ్చితంగా విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. పంట సాగు పత్రాలు తీసుకోవడం వలన విత్తనాలు, ఈ క్రాప్ బుకింగ్, క్రాఫ్ ఇన్సూరెన్స్, పంట నష్ట పరిహారానికి అర్హులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు దద్దాల పుల్లారావు, తమ్మినేని లతాశ్రీ, రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ జెండాలు ఆవిష్కరించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి జులై7న ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించేలా గ్రామాల్లో ఎమ్మార్పీ ఎస్ జెండాలు ఆవిష్కరించడానికి దిమ్మెలు నిర్మాణం చేపట్టాలని మహాజన సోషలిస్టుపార్టీ జాతీయ అధ్యక్షుడు యస్.నరేంద్రబాబు మాదిగ పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని కొండబోయినపల్లెలో నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి జె.పి.రాజు మాదిగ, స్థానిక నాయకుల అధ్వర్యంలో జెండాదిమ్మె నిర్మాణం అదేవిధంగా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రమాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా ఎస్సీవర్గీకరణ సాధించినట్లు అంతేకాకుండా మాదిగల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తూ సమస్యల పరిష్కరిస్తున్నట్లు ఆయనకు కృతజ్ఞతలుగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండలంలో అన్ని గ్రామాలలో జెండాలు ఆవిష్కరించి మాదిగ సోదరులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్, యంఎస్‌పి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## కౌలు రైతులు సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. తిరుమల రావు మాట్లాడుతూ కౌలు సాగు చేసే రైతులందరూ పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలని చెప్పారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత విఆర్వో ని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. కౌలు రైతులకు కూడా బ్యాంకుల ద్వారా పంట రుణాలు ,పంటల బీమా, పంట నష్టపరిహారం మొదలగు పథకాలు వర్తిస్తాయని అదేవిధంగా అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు అన్నదాత సుఖీభవ పథకానికి ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాము, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కోటిరెడ్డికి ఎస్టియు శుభాకాంక్షలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.కోటిరెడ్డి పామూరు మండల ఇన్‌ఛార్జి ఎంఈఓ1గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్టియు పామూరు మండల శాఖ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు బైరెడ్డి వెంగళరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో విద్యార్థులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై జనార్దన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బాల బాలికలతో భావి తరాలకు మంచి భవిషత్ ఏర్పడాలని అందుకే వీలైనంత వ్యసనలకు దూరంగా ఉంటూ వాటి నిరోధనికి కృషి చేయాలనీ అన్నారు. నేటి సమాజంలో యుక్త వయసు వచ్చిన బాలికలు పాఠశాలల్లో స్టూడెంట్స్ కాలేజీల్లో మొబైల్‌కు బానిసై బెట్టింగ్ యాప్స్, గేమ్స్‌పై మక్కువతో చదువుకు దూరమై ప్రాణాల పైకి తెచ్చుకున్న సంఘటనలు చూస్తున్నామని, అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డలు చెడు వ్యసనాల బారీన తల్లిదండ్రులకు తలవొంపులుగా మారుతున్నారని కనున మాయ మాటలకు, ఆకర్షణలకు మీ జీవితాలు బలి చేసుకోవద్దని హెచ్చరించారు. వివిధ రకాలైన ఫోటోలు, వీడియోలు తీసి డబ్బు చెల్లించాలని బెదిరించడం, తల్లిదండ్రులకు చెప్పకుండా కొందరు ఆడపిల్లలు ఇంట్లో నుంచి పారిపోయి మోసపోతున్నారని, విద్యార్థులు ఎలాంటి సైబర్ మోసాలకు గురైన, భయపడకుండా 1930కి కాల్ చేసినట్లయితే రక్షణ కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



పామూరు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అపారమైన అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మొక్కల నాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి, పాఠశాల విద్యా అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పాఠశాల స్థాయిలోనే ప్రారంభమవాలి. విద్యార్థులు ఓ మొక్కను నాటి దాన్ని జీవంగా కాపాడాలనే స్ఫూర్తి పొందితే అది జీవితాంతం వారి వ్యక్తిత్వంలో భాగమవుతుందన్నారు. మొక్కలు మనకు కేవలం ఆక్సిజన్ ఇవ్వడమే కాదు జీవవైవిధ్యానికి మూలస్తంభం అని ప్రతి విద్యార్థి ఏడాదికి కనీసం ఒక మొక్క నాటాలన్నారు.విద్యా అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు మాట్లాడుతూ పిల్లలు ప్రకృతిని ప్రేమించాలంటే ఆ ప్రేమను నాటుకునే వేదిక ఈ తరహా కార్యక్రమాలే పాఠశాలలే చొరవ తీసుకుని మొక్కలు నాటిస్తే సమాజానికి గొప్ప సందేశం వెళుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఒక్క మొక్క దత్తత తీసుకుని పెంచితే భవిష్యత్ తరం నిండా పచ్చదనం విరాజిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసవయ్య, వేణుగోపాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు గ్రామ రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులు తమ భూములను కాపాడుకోవాలని ఉద్యమం చేపడితే కేసులు పెడతారా, గతంలో అమరావతి రైతులు ఉద్య మాలు చేయలేదా, వేలాది మంది రైతులు తమ ఆవేదనను ఉద్యమం ద్వారా తెలియజేసిన ప్రభుత్వం కక్ష సాధింపుగా రైతులపై కేసులు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం భారీ పరిశ్రమల కోసం వేలాది ఎకరాలను కట్టబెట్టాలని చూస్తున్న తరుణంలో గత్యం తరం లేని పరిస్థితులలో రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమబాట పట్టడానికి ప్రభుత్వమే కారణ మని శ్రీనివాసులు తెలిపారు. ప్రజల మనోభావాలను తెలుసుకోకుండా నోటిఫికేషన్ ఇవ్వటం, వెంటనే రైతుల కు నోటీసులు ఇవ్వటంతో ఎక్కడ భూములు కోల్పోతా మోనని నిరసన తెలిపారన్నారు. స్థానిక శాసనసభ్యులకు బాధ్యతాయుతంగా ఓటేసిన రైతులకు ప్రజలకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలి తప్ప ప్రజల పక్షాన కాకుండా ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడటం సరైంది కాదని తెలిపారు. ప్రభుత్వం రామచంద్ర యాదవ్‌తోపాటు 38 మంది రైతులపై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## హసనాబాద్, జమ్మిదోర్నాల గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హసనాబాద్, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముందుగా గ్రామాలలో సాగు చేసిన ప్రతి పంట పొలాలను సందర్శించి రైతులకు సూక్ష్మ పోసకాల లోపల గురించి, సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన కౌలు రైతు గుర్తింపు కార్డు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, వ్యవసాయ యంత్రికరణ పథకం, అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాల గురించి అవహగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, ఏఈఓ. చైతన్య కుమార్, వివిఏ శివ నాయక్, ఎం.రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుంది

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాడివారిపల్లి, మంగళకుంట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్న దేవి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పొగాకు పంట సాగు విస్తీర్ణం తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. ఖరీఫ్ పంటల భీమా పథకం, కౌలు రైతుల గుర్తింపు కార్డులు జారీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మస్తాన్వయ్య, సియస్ అనూష, ఎఇఓ దేవేంద్ర గౌడ్, వివిఏ గురవయ్య, రైతులు పాల్గొన్నారు.

### కొండెపి, అనకర్లపూడి గ్రామాలలో ....

కొండెపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండపి, అనకర్లపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది మంగళవారం మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భాగంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో 2025కి సంబంధించి కౌలు రైతులు, కౌలు గుర్తింపు కార్డ్స్ కోసం రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు కౌలు రైతు కార్డు ఉన్నవారు ప్రభుత్వం ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకానికి సబ్సిడీలో విత్తనాలు పొందడానికి, పంటల ఇన్సూరెన్స్ పథకానికి అర్హులు అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట నారాయణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం: డాక్టర్ చంద్రశేఖర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైద్య వృత్తిలో విశేషమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీ వెంకటరమణ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర్ పేద విద్యార్థుల పట్ల తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు శ్రీ వెంకటరమణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక ప్రోత్సాహం అందజేశారు, ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో 16వ డివిజన్లోని బాలాజీ నగర్ నందు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ గల పేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ జగదీష్ అధ్యక్షత వహించారు, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఆరోగ్యంతో ఉన్నతంగా రాణించాలని డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర్ ఆకాంక్షించారు, విద్య ద్వారా మాత్రమే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుం దని అన్నారు, ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర్ చేతులు మీదుగా ఆర్థిక ప్రోత్సాహం చేశారు, అనంతరం పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంక లక్ష్మీ ప్రసన్న, స్థానిక కార్పొరేటర్ నాగ భూషణం, టిడిపి సీనియర్ నాయకులు గొలగమూడి వెంకటేశ్వర్లు, , జేఏసీ నాయకులు కొమ్ము రాజీవ్, నరేష్, కార్తీక్, ఈస్టర్,సాగర్ పాల్గొన్నారు.



## గౌస్ బాషాకు జన్మదిన శుభాకాంక్షలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలోని శేష మహల్ ఆవరణంలో జరగ్గా టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ గౌస్ బాషాకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), డోలా శేషాద్రి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, వింజం మధుబాబు, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, తడికమళ్ళ సుబ్బారావు, రాయవరపు మాల్యాద్రి చౌదరి, పందిటి హరీష్, పత్తు మస్తాన్, షేక్ ఖాజా రంతుల్లా, హజ్రత్, మోబినా మౌలాలి, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ, జగదాభి రమణమ్మ, మొబీనా మౌలాలి పాల్గొన్నారు.



## జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'జాతీయ వైద్యుల దినోత్సవం' సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పలువురు వైద్యులకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏవి సురేష్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ప్రజల ప్రాణాలు కాపాడే పోరాడే యోధులుగా డాక్టర్లను చెప్పవచ్చని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించటంలో వైద్యులు చేస్తున్న కృషి మరువలేనిదని, కరోనా విపత్కర సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించారని గుర్తు చేసుకు న్నరు. కార్యక్రమంలో రోటరీ నూతన సెక్రెటరీ అక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ కొత్త శ్రీనివాసరావు, బట్ట మోహన్ రావు, సభ్యులు పద్మనాభుని శ్రీనివాసరావు, పోల కం చంద్రశేఖర్, వూట్ల వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## సాగుకు సమయాత్తమవుతున్న రైతన్నలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:ఖరీఫ్ సీజను ప్రారంభం ఐన నేపథ్యంలో కృష్ణా పశ్చిమ డెల్టా రైతాంగం పుడమి తల్లిని చదును చేసి వెదసాగుకు సిద్ధం చేసారు.గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎక్కువమంది వెదసాగుపట్లమక్కువ చూపుతున్నారు.మహిళలతో నాటువేసి,కోత కోసేపద్దతిని ఏక్కువమంది రైతులు మక్కువచుపకపోవటం కూడా కారణాలు అనేకమని వారు తెలుపుతున్నారు.కూలి రేట్లు అధికమని,నాట్లు సమయం లో సరిపడ నారుతో నాటువేయకపోవటం,ఎకరం పదిమంది వేయవలసి ఉండగా ఐదుగురు,నలుగురు వచ్చి నాటువేయటం,అరుగాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే అనుకున్నదిగుబడులు రాక నష్ట పోతున్నామని రై తులు వాపోతున్నారు.

## ఘనంగా జాతీయ డాక్టర్స్ డే దినోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక పెద్ద దోర్నాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్స్ఆధ్వర్యంలో డాక్టర్లకు ఆత్మీయ సన్మానం సిబ్బంది నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.వైద్య సంజీవ్ మాట్లాడుతూ తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను సైతం పక్కన పెట్టి వైద్యాన్ని ఒక వృత్తిగా కాకుండా అందరి ప్రాణా లును కాపాడే ఒక మహా శక్తిగా భావిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న 'ప్రత్యక్ష దేవుళ్ళు' వైద్యులు అని అన్నారు. డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం నిర్మించ డంలో డాక్టర్ల సహకారం ఎంతో ఉందని ప్రజల ందరూ డాక్టర్లను సంప్రదించడం ద్వారా తమ ఆరోగ్యాన్ని అభివృద్ధి చెందించుకో వలసిందిగా కోరడం జరిగింది. కరోనా సమయంలో డాక్టర్లు నిర్వహించిన పాత్ర ఎంతో స్లాగనీయమని వివరించడం జరిగింది. మంగళవారం జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకుని వారి సిబ్బంది శాలువా, పూలమాలతోసన్మానిం చారు. డాక్టర్లు ఎం.సిహెచ్. బాదరయ్య, డాక్టర్ మౌనిక, డాక్టర్ లావణ్య, అనంతరం వారు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్. అలేఖ్య బాయ్, ఫార్మసిస్ట్ పిచ్చిరెడ్డి, ఆరోగ్య మిత్రులు మందగిరి చంద్రశేఖర్, సంగటి మణికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు జన సురక్ష పథకం: ఎంపిడివో



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యూనియన్ బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్న వారికి, నూతనంగా చేరే వారికి జనసురక్ష పథకం మీ కుటుంబానికి ఆర్థిక పరమైన భద్రత ఇస్తుందని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం యూనియన్ బ్యాంక్ ఆవరణలో ఎల్డిఎం శివ కృష్ణ అధ్యక్షతన బాంక్ మేనేజర్ కె మానస ఆధ్వర్యంలో జనసురక్ష పథకంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డిఎమ్ శివ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకంలో 18 నుండి 70 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ ఎస్ బి వై అనే పథకం రూ 20కె ప్రమాద బీమా అందిస్తున్నారు . అని,18 నుండి 50 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ జె జె బి వై అనే పథకం రూ 436 కు సహజ మరణం బీమా అంది స్తుంది అన్నారు. బ్యాంక్ లో ఖాతా లేని ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతా ఏర్పర్చు కోవాల న్నారు.అదే విధంగా 18 నుండి 40 సంవత్స రాల వయసు వారికి అటల్ పెన్షన్ యోజన పథకం ఉంది అని ఈ పథకం లో 60 సంవ త్సరాల తరవాత పెన్షన్ రూపంలో నగదు అందుతుంది అన్నారు. మేనేజర్ మానస మాట్లాడుతూ ఖాతాలు ఎల్లవేళలా సక్రమంగా పని చేయాలంటే ఎల్లపుడు ఖాతాని వాడుతూనే ఉండాలని ఆగిపోయిన ఖాతాలకు సి కె వై సి,రి కెవైసి ఎప్పటికప్పుడు చేయించు కోవాలన్నారు. వాటి వలన మీ ఖాతాలో నగదు సైబర్ మోసా లకు గురి కాకుండా జాగ్రత పడవచ్చున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలిత కుమా రి,ఎల్డిఎం శివ కృష్ణ,ఆర్సెటి డైరెక్టర్ బెనర్జీ, మేనేజర్ కె మానస, యూనియన్ బ్యాంక్ సిబ్బంది అనీషా,భాను, శ్రీనివాసరావు, జగదీష్, గోపి,స్రవంతి, సందీప్, ప్రసాద్,సి ఎఫ్ ఎల్ సిబ్బంది మహేంద్ర పాల్గొన్నారు.

## ప్రజావేదికలకే పరిమితం కాకుండా సమస్య పరిష్కారమే లక్ష్యం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తీవ్ర బాధ్యతతో స్పందిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల ప్రజావేదిక కార్యక్రమాన్ని పామూరు తహసీల్దార్ ఆర్ వాసుదేవ రావు సత్ఫలి తాల దిశగా నడిపిస్తు న్నారు. వారం వారం నిర్వహిస్తున్న ప్రజావేదిక లో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలతో సమన్వయం సాధించి వెంటనే పరిష్కరించే విధంగా ఆయన తహత హలాడుతున్నారు. జరిగిన రెవెన్యూ అధికారులు సమీక్ష సమావేశంలో వాసుదేవ రావు మాట్లాడుతూ ప్రతి సమస్య వెనక ఓ కుటుంబం తలుపు తట్టిన బాధ ఉంది. అదే మన బాధగా భావిస్తే పరి ష్కారం సులభం అవుతుంది అంటూ తన పని పట్ల నిబద్ధతను చాటారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఇటీవలి ప్రజావేదికల ద్వారా రేషన్ కార్డుల సమస్యలు, భూమి పత్రాలు, తక్కువ కాలంలోనే పరిష్కరించి పామూరు మండల ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారు. వాస్తవానికి సమస్య లను విన్న వెంటనే స్పం దించే తహసీల్దార్గా ఆయనను గుర్తించి పలు వురు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## సిపిఎం నాయకులు శ్రీరాములు మృతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన బెల్లం శ్రీరాములు (90) మృతి చెందారు మంగళవారం సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి షేక్ మాబు ,జిల్లా నాయకులు జె జయంతిబాబు, మండలకార్యదర్శి టి శ్రీకాంత్ , జి బసవపున్నయ్య, యు వెంకటేశ్వర్లు తదితరులు శ్రీరాములు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు శ్రీరాములు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించారు ఆతరువాత సిపిఎం గా ఆవిర్భావం చెందిన తరువాత 1982 నుండి సిపిఎ సభ్యులుగా కొనసాగుతున్నారు పార్టీ చేసే ప్రజా ఉద్యమాలు రైతాంగ ఉద్యమాల్లో తనవంతు పాత్ర పోషించారు. ప్రజాశక్తి పేపరు క్రమం తప్పకుండా ప్రతిరోజు తన ఒపిక ఉన్నంతవరకు చదివారు. 1983లో ఉప్పుగుండూరులో జరిగిన ఎస్ఎఫ్ఐ రాజకీయ శిక్షణా తరగతులకు సంబందించి విద్యార్థులకు బోజన వసతులు తో పాటు విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు కల్పించడంలో చురుకైన పాత్ర పోషించారు పార్టీ ఆద్వర్యంలో ఏ కార్యక్రమం చేపట్టిన ముందు ఉండే వారు తన చివరి దశలోను సిపిఎం పట్ల అభిమానంగా ఉన్నారు. చివరికి సోమవారం తుది శ్వాస వదిలారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు.

## కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలా ఒకటవతేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ మంగళవారం మండలంలో కోలాహలంగా లబ్ధిదారులకు పింఛను నగదు ప్రజాప్రతి నిధు లు నాయకులు సచివాలయ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఏ.కొత్తపల్లిలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, అంబవరంలో సర్పంచ్ కొండూరు కొండయ్య, భైరవకోన మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, రేగులచెలకలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, చెర్లోపల్లెలో సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, సిఎస్ పురంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఇతర గ్రామాల్లో ఆయా గ్రామాల టిడిపి కూటమి నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## హారిక కుటుంబానికి ఆర్థిక సాయం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సందువారిపాలెంలో నివసిస్తున్న గాజుల వెంకట్రావు కుమార్తె హారిక అనారోగ్యం కారణంగా మృతి చెందగా మంగళవారం ఉదయం హారిక పార్థివదేహానికి పూలమాల వేసిటిడిపి నివాళులు అర్పించారు. దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సూచన మేరకు తక్షణ సహాయార్థంగా రూ.25వేలు హారిక తల్లి, తండ్రులకు అందజేసి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించి వారి కుటుంబ సభ్యులను టిడిపి నేతలు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సందువారిపాలెం టిడిపి నాయకులు యాదగిరి వాసు, కర్ణ శ్రీను, యస్.వి.రామయ్య, సందు జనార్దన్, ముద్దం వెంకటేశ్వర్లు, సందువారిపాలెం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం, దాసళ్ళపల్లి, ముప్పాలపాడు, వీరరాంపురం, నందనవనం, పాపిరెడ్డిపల్లి వాలిచెర్ల పెద్ద గొల్లపల్లి గ్రామాలలోని పోలింగ్ బూతులను సందర్శించిన మండల తహసిల్దార్ యస్‌కే నాగూర్ మీరా బూరీతు పరిధిలో సౌకర్యములను మరియు ఓటరు వివరములను బిఎల్‌ఓతో అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, బిఎల్‌ఓలు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఉపాస్‌లో డాక్టర్స్‌డే, ఛార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, చార్టెడ్ అకౌంటెంట్స్, ఉపాస్ హాస్పిటల్ నందు సంయుక్తంగా ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ చంద్ర రావు, డాక్టర్ విజయగౌరి, ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్ సిఏ బాల, సిఏ కూరపాటి సుబ్బారావు, డాక్టర్ రామచంద్ర రావు, డాక్టర్ విజయ గౌరిని ఘనంగా సన్మానించారు. ఉమ్మడి ప్రకాశం వాసులకు వారు చేస్తున్న వైద్య సేవలను కొనియాడారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్ సిఏ బాల, సిఏ కూరపాటి సుబ్బారావుని ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ పూల మాలలతో సన్మానిం చారు. ఒంగోలు చార్టెడ్ అకౌంటెంట్స్ మధుసూదన రావు, ఎంవి విజయ్ కుమార్, తిరువాయు కుమార్, జగన్ మోహన్, చైతన్యరెడ్డి, కృష్ణ కిషోర్, సుధీర్ కుమార్, అనిల్ కుమార్, ఉపాస్ హాస్పిటల్ డాక్టర్ శ్రీధర్ చివుకుల, డాక్టర్ పోకిరి శ్రీనివాస్, జయవర్ధన్ ఉల్పి, డాక్టర్ పవన్ కుమార్ ఎన్, డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్, డాక్టర్ సువర్ణరాజు, డాక్టర్ రాధ, డాక్టర్ పవన్ కుమార్, కె. డాక్టర్ మహేష్ వేమవరపు, ఆర్థో ఫీజియో అసిస్టెంట్ డాక్టర్ జగదీశ్, జనరల్ మేనేజర్ బివిన్ ఆనంద్ కుమార్, సిఏ రాజేష్ మాడిశెట్టి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు నోటు పుస్తకాలు

**ఉచితంగా అందజేసిన అఫెక్స్ స్కూల్ యాజమాన్యం**

**ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అండగా ఉంటాం**

**కరస్పాండెంట్ శివకోటిరెడ్డి**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు తాము అండగా ఉంటామని అఫెక్స్ స్కూల్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కె. శివ కోటిరెడ్డి అన్నారు. సంఘంలోని జర్నలిస్టు పిల్లలకు మంగళవారం ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేశారు. స్థానిక సుజాత నగరంలోని స్కూల్ ఆవరణలో సంఘం అధ్యక్షులు గేరా అజయ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శివకోటిరెడ్డి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్‌కు తాము ఎప్పుడు అండగానే ఉంటామని భరోసాను ఇచ్చారు. భవిష్యత్తులో కూడా తమ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ మా పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేసిన అఫెక్స్ విద్యా సంస్థలకు సంఘ పక్షాన తాము అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అంగలకుర్తి ప్రసాద్, ఒంగోలు వసంతకుమార్, వేసుపోగు కోటయ్య, సునీల్, సర్వేశ్వరరావు, బుజ్జి, అఫెక్స్ హైస్కూల్ ఏవో ఎస్‌కె జిలానీ భాష, డిజిటల్ అడ్మిన్ కె. శివారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ లక్ష్మణమూర్తికి ఘన సన్మానం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఉన్నతవిలువలతో ఉపాధ్యాయుడుగా పనిచేసే పదవి విరమణ చేసిన నారాయణ లక్ష్మణమూర్తి సులక్షణమైన విలువలతో ప్రత్యేకమైన విశిష్టత కలిగి ఉన్నత స్థాయి ఉద్యోగులతో పాటు సహచర ఉపాధ్యాయులతో మన్నల్ని పొందిన వ్యక్తి నారాయణ లక్ష్మణమూర్తి ని పదవి విరమణ సందర్భంగా సోమవారం ప్రశంసలతో పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయావరణంలో ఎంఈఓ తులసి మల్లికార్జున నాయక్ అధ్యక్షతన నారాయణ లక్ష్మణమూర్తి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నారాయణ లక్ష్మణమూర్తి ఒక్కరే కాదు తమ కుటుంబ సభ్యులైన సోదరులు కూడా ఉపాధ్యాయ వృత్తిలోనూ వైద్య వృత్తిలోనూ విద్యార్థులకు ప్రజలకు సేవలందించిన మంచి వ్యక్తి అని మండలంలోని తన సహచర ప్రధానోపాధ్యాయులు లక్ష్మణమూర్తిని ప్రశంసలతో కొనియాడారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు ఉపాధ్యాయులందరికీ నెల వచ్చేసరికి జీతాలకు అవసరమైన బిల్లులు అందుకు సంబంధించిన సర్టిఫికెట్లు సమకూర్చి అందరికీ మంచి సేవలందించిన మహనీయుడని మండలంలోని జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులందరూ కొనియాడారు. అనంతరం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సహచర ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు విద్యార్థులు పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించి సత్కరించారు కార్యక్రమం పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన వారందరికీ లక్ష్మణమూర్తి భోజన ఏర్పాట్లు కల్పించారు.

## హసీనాబీ భౌతిక కాయానికి నివాళులర్పించిన కందుల

పొదిలి, మేజర్‌న్యూస్: సీనియర్ టిడిపి నాయకులు, మాజీ వార్డు మెంబర్ షేక్ షాహిద్ కి సతీ వియోగం కలిగింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ షాహిద్ సతిమణి షేక్ హసీనాబీ (46) ఒంగోలులో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మంగళవారం హసినాబి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. హసీనాబీ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, తానికొండ వెంకట్రావు, మహిళా నాయ కులు షేక్ షహనాజ్ బేగం తదితరులు ఉన్నారు.

## ఉద్యోగుల సమస్య పరిష్కారానికై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి: కిరణ్‌కుమార్‌రెడ్డి




ఒంగోలు, మేజర్ న్యూస్: ఉద్యోగుల సమస్య ల పరిష్కారానికై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంఘం జిల్లా కమిటీ, నగర కమిటీ సభ్యులు మార్యదపూర్వంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన ఏదాది పాలన పూర్తిపై కలెక్టర్‌కు శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై పలు విషయాలు కలెక్టర్‌తో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ జరపాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర కుమార్, సహ అధ్యక్షులు మసూద్ అలీ, టౌన్ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, యేసురత్నం శ్రీనివాస రావు, చెంచారావు, వంశీ, మల్లేశ్వరరావు మహిళా విభాగం నుంచి అధ్యక్షురాలు డాక్టర్ రజిత మానస గారు, వనజ ,ప్రసన్న, ప్రణతి సుమతి సరస్వతి ప్రసన్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.



## ముప్పవరంలో పెన్షన్లు పంపిణీ

పంగులూరు, మేజర్‌న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా పెన్షన్లను కూటమి ప్రభుత్వం అందజేస్తూ, పేదప్రజలకు అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. ముప్పవరం గ్రామంలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ఫింక్షన్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కుక్కపల్లి ఏడుకొండలు, అద్దంకి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు , బిసి సాధికార సమితి కమిటీ సభ్యులు దాసరి హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, స్థానిక వార్డ్ నెంబర్ శ్రీను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలిరోజే 94.25 శాతం పెన్షన్లు పంపిణీ: ఎంపిడిఓ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని 17 సచివాలయ పరిధిలో 5953 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5611 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 94.25 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు.. 17 సచివాలయాల పరిధిలో 342 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 12 మందికి, బూదవాడలో 16 మందికి, చంద్రపాడు లో 30 మందికి, చినరావిపాడు లో 19 మందికి, దేవరపాలెం లో 18 మందికి, గాడిపర్తివారి పాలెం లో 12 మందికి, గోనుగుంటలో 31 మందికి, ఇలపావులూరులో 18 మందికి, కె.వి పాలెం లో 24 మందికి, మంచికలపాడులో 12 మందికి, నిప్పట్లపాడులో 11 మందికి, పి నాయుడుపాలెంలో 17 మందికి, పల్లామల్లిలో 38 మందికి, పులికొండలో 16 మందికి, ఆర్ ఎల్ పురం లో 23 మందికి, రామచంద్రాపురంలో 28 మందికి, తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 21 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలియజేశారు.

## ఐఐటీలో సీటు సాధించిన సోమిశెట్టి సాయిచక్రిని అభినందించిన కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: జేఈఈ అడ్వాన్స్ ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 33ర్యాంక్ సాధించి ముంబయి ఐఐటీలో సీటు సాధించిన సోమిశెట్టి సాయి చక్రితో పాటు వారి సోమిశెట్టి రామ్మూర్తి తల్లిదండ్రులను మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## చిరునవ్వు నింపిన ప్రభుత్వం: యారవ శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసినట్లు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పడమర కట్టకిందపల్లి పంచాయతీ పరిధిలో వృద్ధులు, వికలాంగులకు నగదు పింఛన్లు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమం అంటే మాటలకే కాదు చేతలకూ నిదర్శనం అన్నారు. ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ ధ్యేయమని ఎన్టీఆర్ భరోసా పథకం అందుకు సాక్ష్యమన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com



## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



దర్శి మేజర్ న్యూస్.జాతీయ వైద్యుల దినోత్సవం" సందర్భంగా దరిశి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చేతన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధులుగా డిప్యూటీ డీయం&హెచ్ఓ డాక్టర్ సుజన,ప్రకాశం జిల్లా మలేరియా అధికారి ఎన్.మధుసూధనరావు, ప్రకాశం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీయం & హెచ్ఓ సుజన మాట్లాడుతూ.., సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలని సిబ్బందికి సూచించారు.మలేరియా, డెంగ్యూ లాంటి ప్రాణాంతక విషజ్వరాలు రాకుండా ప్రతి శుక్రవారం దోమల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ డే సందర్భంగా డిప్యూటీ డీయం%డ%హెచ్ఓ డాక్టర్ సుజనను,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మధుసూధన్ రావును కపురం శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎన్నెమ్ లు,ఆశావర్కర్లు,వైద్యశాల సిబ్బంది కలిసి డాక్టర్ చేతన్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి సుబ్బారెడ్డి,దరిశి మలేరియా ఇంచార్జి బసవారెడ్డి, హెచ్.వీ సుహాషిణి, జె.సుశీలమ్మ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దర్శి ఎంపిడివోగా ఈశ్వరమ్మ



దర్శి మేజర్న్యూస్: దర్శి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఈశ్వరమ్మ మంగళవారం బాధ్యతలు చేపట్టారు, ప్రస్తుతం పనిచేస్తున్న కృష్ణమూర్తి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. కొనకన మెట్ల ఎంపీడీవోగా పనిచేస్తున్న ఈశ్వరమ్మ కు దరిశి ఇన్చార్జి బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని వర్షాకాలం మొదలైందని గ్రామాల్లో ఉంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

## భద్రతతోనే ప్రమాదాల నివారణ

### దర్శిలో విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ

దర్శి మేజర్న్యూస్: భద్రత కొరకు భారత విద్యుత్తు నిబంధనలను పాటించినట్లయితే ప్రమాదాల నివారణ తోచని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శి పట్టణంలో ఈ ఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాపారావు మాట్లాడుతూ రైతులు వాన కాలంలో తమ పొలాల్లో గల వ్యవసాయ బోర్ బావులు వద్ద జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలం ముఖ్యమని జీవితం మరింత ముఖ్యమని సేఫ్టీ రూల్స్ తో నడుచుకోవాలని ఆయన కోరారు అనంతరం గడియార స్తంభం సెంటర్లో విద్యుత్ ఉద్యోగులు మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## కౌలు రైతులు పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: పంట భూములను కౌలుకు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంటసాగుహక్కు పత్రాలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు అన్నారు. మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోవిలంపాడు, నల్లమడుగుల గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కౌలురైతులు పంటసాగుహక్కు కార్డులకు గ్రామ రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధిదారులు ఈకెవైసి ఆటోమేటిక్‌గా అప్లేట్ చేయడం జరిగిందని అర్హత కలిగిన ప్రతిరైతుకు అన్నదాత సుఖీభవ పథకం అమలుచేయడానికి రాష్ట్రప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు వచ్చినట్లు సమీప రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వ్యవసాయపథకాలకు రాయితీలకు కౌలుకార్డు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ మధుబాబు, ఏఈఓ పావని శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది వి.హరీష్, విజయభాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి కౌలు రైతు పంట సాగు హక్కు పత్రం తీసుకోవాలి

### ఏవో దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

పొదిలి, మేజర్ న్యూస్: కౌలుకు సాగు చేసుకుని ప్రతి రైతు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని చెప్పారు. ఈ కార్డులు 11 నెలలు మాత్రమే కాల పరిమితి కలిగి ఉంటాయని కావున యజమాని రైతులకి ఎలాంటి నష్టం జరగదని చెప్పారు. కౌలుకార్డు, ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల అతివృష్టి అనావృష్టి సమయం లలో పంట నష్టపరిహారం అలాగే పండించిన పంటలను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఉపయోగప డుతుందన్నారు. కంది విత్తనాలని విత్తేముందే తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలి అన్నారు. కిలో విత్తనానికి 8 గ్రాముల ట్రై కోడెర్మా విరిడే లేదా 3 గ్రాములు కార్బండిజం లేదా ఇమిడా క్లోప్రిడ్ 5 ఎంఎల్ కేజీ విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలన్నారు..ఇలా చేయడం వలన విత్తనం ద్వారా వచ్చే పురుగు మరియు తెగుళ్ళ వ్యాప్తి తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు, వాటి ఆవశ్యకతల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహా యకులు వి విజయశేఖర్, ఎంపీఈఓ బి.విజయకుమారి, రైతులు పాల్గొన్నారు.

## 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



చీమకుర్తి, మేజర్న్యూస్: లేబర్ కోడ్స్ రద్దు కోసం, ముఠా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సాధనకై జులై 9న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం ప్రచారంలో భాగంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించిన కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ యజమానుల దోపిడీకి మరింత స్వేచ్ఛ ఇచ్చే విధంగా చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు వచ్చిందని వీటి వల్ల కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ముఠావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు, నాగరాజు వెంకటేశ్వర్లు,వెంకయ్య బ్రమ్మయ్య, సుబ్బారావు కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోదండరామిరెడ్డికి డాక్టర్ జవహర్ వైద్యసేవా పురస్కారం అందజేత





చీమకుర్తి, మేజర్న్యూస్: వైద్య రంగంలో విశేష సేవలు అందించిన మేదరమెట్ల కు చెందిన డాక్టర్ డి కోదండరామిరెడ్డి కి రూ.లక్ష విలువచేసే డాక్టర్ బంద జవహర్ వైద్యసేవ పురస్కారం అందజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక జె అండ్ ఎం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురస్కారం అందజేస్తున్న జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ వైద్య రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖ వైద్యులను గుర్తించి ప్రతి ఏడాది తమ పేరు మీద పురస్కారం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీ నారాయణ, సుదర్శన గ్రానైట్ అధినేత నూనె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చీమకుర్తి ప్రాంతంలో గత 30 ఏళ్లుగా వైద్య వృత్తిలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ బి జవహర్ ను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ డి కోదండరామిరెడ్డి దంపతులను పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. తదనంతరం చీమకుర్తి లోని వైద్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ పి విజయ్ కుమార్ రెడ్డి, జెవివి జిల్లా కార్యదర్శి జయ ప్రకాష్, రాష్ట్ర నాయకులు సుబ్రమణ్య చారి, జెవివి మండల కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ బి శారద, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నూనె హేమ సుందర్రావు, ఎస్ అంజిరెడ్డి, గెలాక్సీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొండవీటి ఏడుకొండలు, బి ఆంజనేయులు, చలువాది పార్థసారథి, నూనె వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓకు సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడి వర్కర్స్



ఉలవపాడు, మేజర్న్యూస్: ఈనెల 9వ తేదీ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 184 అంగన్వాడి సెంటర్లను మూసి వేస్తా మని సిడిపిఓ మాధవిలతకు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను విధించి కార్మికుల జీవితాలు వీధుల పాలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా జరుగు సమ్మేలో అంగ న్వాడీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రాణాలైనా ఇస్తాం.... మా భూములు ఇవ్వం : గిరిజనులు

ఉలవపాడు, మేజర్న్యూస్: మా ప్రాణాలైనా ఇస్తాం కానీ, మా భూములు మా ఇండ్లు ఇవ్వమని కరేడు పంచాయ తీలోని రామకృష్ణాపురం గిరిజనులు మంగళవారం నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఇండోసోల్ కంపెనీ చేపట్టిన బలవంతపు భూసేకరణ పోరాట యో ధులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రా ష్ట్రంలో వేలాది ఎకరాలు భూములు తీసుకొని పరిశ్రమలు పెట్టకపోగా, రైతులు, వ్యవసాయ కూలీల వద్ద తీసుకున్న భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ లాభాలు గడిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. కరేడు పంచాయితీలో గిరిజనులు, దళితులు ఎక్కువగా ఉన్నారని సర్వస్వం కోల్పోతారని పోరాటానికైనా త్యాగానికైనా వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. కరేడులో ఈనెల 4వ తేదీన జరిగే గ్రామసభలో వేలాదిమంది నిరసన వ్యక్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జివిబి కుమార్, పోరాట కమిటీ నాయకులు, పొన్నం రామలక్ష్మమ్మ, కత్తి మహేష్, విజయ్, కత్తి జ్ఞానయ్య, మల్లవరపు లలితమ్మ, చేవూరు కోటేశ్వరరావు, కొండయ్య, ధనమ్మ, రమణమ్మ, కత్తి సుబ్బారావు, సుజాత, శేషమ్మ, పద్మ, కత్తి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.